RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 120 శనివారం ఫిబ్రవరి 22 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# ఉర్సు ఉత్సవాలో చిన వెంకటరెడ్డి

## లాల్ లక్ష్మీపురం

- ఉర్సు ఉత్సవాలు ఘనంగా లాల్ లక్ష్మీపురం గడ్డపై
- ఉర్సు ఉత్సవాలు భాగంగా ముఖ్యఅతిథిగా నేరేడు చర్ల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు
- లాల్ క్ష్మీపురం గ్రామంలో జాన్ పాడ్ ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు ఉన్నది
- కాంగ్రెస్ పార్టీ సహా సహకారాలు అన్ని విధాలుగా అందజేస్తుంది









మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే లాల్ లక్ష్మీపురం జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఏడాదికి ఒకసారి జరిగే ఉర్సు కు జిల్లాల్లో నలుమూలల నుంచే కాకుండా మండలాల్లో నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు ఈ ఉత్సవాలు ఏర్పాటుకు అన్ని విధాలుగా అనుకూలంగా ఏర్పాటు చేశారు దర్గాకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు,, సైదులు బాబా సమాధులు, దర్గా పరిసరాలలో ఉన్న సిపాయిల సమాధుల మీద ఉన్న పాత చాదర్ లను తొలగించి శుభ్రం చేస్తారు అనంతరం సమాధులపై పూలు దట్టిలతో అలంకరించి కోవత్తులు వెలిగించి ప్రార్ధన చేస్తారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నేరేడుచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి, మాజీ నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,మార్కెట్ వైస్ చైర్మన్ మార్కెట్ సురేష్ రెడ్డి, పాండు నాయక్ లాల్ లక్ష్మీపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి "కేరాఫ్" గా ములుగు జిల్లా రవాణా శాఖ

**- ఎమ్మార్పీ ధర కంటే అదనంగా బాదుడు**
**- అధిక ధరలతో మద్యం ప్రియుల జేబులు ఖాళీ**
**- మండలంలోని 100 పైగా బెల్ట్ షాపులు**
**- జాడ లేని అధికారుల తనిఖీలు**
**- పల్లెల్లో మద్యం వ్యాపారం మూడు క్వార్టర్లు, ఆరు ఫుల్ బాటిళ్లు అన్న చందంగా సాగుతుంది.**




మనప్రజాప్రతి//నిఆందోల్: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వహకులు యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘించి మద్యం విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు. పల్లెల్లో మద్యం వ్యాపారం మూడు క్వార్టర్లు, ఆరు ఫుల్ బాటిళ్లు అన్న చందంగా సాగుతుంది. నామ్ కే వాస్తేగా దాడులు చేస్తున్న ఆబ్కారీ పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని గల ఓ బైపాస్ రోడ్డులో ముందు కిరాణా దుకాణం నిర్వహిస్తూ లోపల బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారు. అటు ఆబ్కారీ ఇటు సివిల్ పోలీసులు 24 గంటల పాటు పెట్రోలింగ్ చేస్తున్నా బెల్ట్ షాపులను పట్టించుకోకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చాలా మంది ఉదయం కోడి కూయడంతోనే పెగ్గుల మీద పెగ్గులు తాగడం మొదలు పెడుతున్నారు. ఒక పక్క చాలా మంది వయోభేదం లేకుండా మద్యం తాగి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని మహిళలు మొత్తుకుంటున్నా ఆబ్కారీ పోలీస్ శాఖలో చలనం లేదని యువకులు ఆరోపిస్తున్నారు.




**గ్రామాల అభివృద్ధి పేరిట బెల్టుషాపుల నిర్వహణ?** అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాప్ లకు వేలం పాటలు నిర్వహిస్తున్నారు. బెల్ట్ షాప్ లు నిర్వహణ చేసే వారు సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జ్ లు ఏర్పాటు చేసుకుని బీర్లు విక్రయిస్తున్నారు. మద్యం తాగి చాలా మంది ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విచ్చలవిడిగా పెరుగుతున్న బెల్ట్ షాపు నిర్వాహకులు క్వార్టర్ పై 30/-రూ. లు, హాఫ్ పై 60/- రూ. లు ఫుల్ పై కనీసం 120/-రూ. లు బీర్ పై 50/-రూ.లు అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్ షాపుల్లో ఉండే ప్రతి ఒక బ్రాండ్ మద్యం బెల్ట్ షాపుల్లో ఉండటం గమనార్హం. ప్రతి ఒక్క గ్రామంలో గల్లీ గల్లీకి బెల్ట్ షాపులు వెలవటంలో ఆంతర్యమేంటో అర్థం కాని పరిస్థితి. ఒక్క మాటలో చెప్పాలంటే సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు కేవలం గుడుంబా స్థావరాలపైనే దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్ట్ షాపుల నిర్వాహకులను పెంచి పోషించినట్లుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రాల్లో రాత్రి సమయంలో మద్యం దొరుకదు కానీ గ్రామాల్లో ఏ మధ్య రాత్రి అయిన బెల్ట్ షాప్ తలుపు తట్టిన చాలు ఏ.టీ.ఏం లాగ కావలసిన మద్యం ప్రత్యక్షం అవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లు మద్యం ప్రియుల వ్యవహారం ఉంది. ఏది ఏమైనా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వాకంతో ప్రధానంగా యువత పెడ దారిలో పయనిస్తోంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును అబాసుపాలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో మధ్య రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వలన యువత మత్తులో ఏం చేస్తుందో కూడ అర్థం కాకుండా పోయింది. ఇటీవల మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన గోడవలే అందుకు నిదర్శనం.ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతోంది.అల్లాదుర్గం మండల కేంద్రంలో ఉన్న శ్రీ రేణుక మాత వైన్స్ నుండి మద్యం తెస్తుస్తున్నామని కిరాణా షాప్ యజమానులు అన్నారు.

**మాజీ ప్రజా ప్రతినిధులు సహకారం ?** మండలంలో పలు గ్రామాల్లో గతంలో ప్రజాప్రతినిధులే దగ్గర ఉండి మరీ వేలం పాటలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పెద్దాపుర్, చిల్వర్, మందాపూర్, బహిరన్ దిబ్బ, చేవెళ్ల, అప్పాజీపల్లి, వెంకట్రావుపేట్, కాయిదంపల్లి,లాంటి గ్రామాల్లో బెల్ట్ షాపుల కోసం బహిరంగ వేలం పాటలు నిర్వహించడం విశేషం. గ్రామాల్లో యథేచ్ఛగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నా ఆబ్కారీ, సివిల్ పోలీసులు పట్టించుకోవడం లేదు.

**ఎన్నికల కోడ్ ఉన్న ఆగని అమ్మకాలు..** మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా గ్రామాల్లో బెల్ట్ షాప్ లలో యధావిధిగా అమ్మకాలు జరుగుతున్నాయి. ఇటు వైపు ఆబ్కారీ పోలీసులు తొంగిచూడడం లేదు. ఇప్పటికైనా కోడ్ ఉందని బెల్టుషాపులు ఆబ్కారీ పోలీసులు క్లోజ్ చేస్తారో లేక మనకు ఎందుకు అని వదిలేస్తారో వేచి చూడాలి.

**బెల్ట్ షాప్ ల గురించి వివరణ కోరగా..మెదక్ అబ్కారీ శాఖ సీఐ వెంకటేశ్వర్** అల్లాదుర్గం స్టేషన్ పరిధిలో గల పలు గ్రామ ల లో ఎక్కడ బెల్ట్ షాప్ లకు అబ్కారీ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. అల్లాదుర్గం సంబంధించిన గ్రామాల్లో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తే తనకు సమాచారం అందించాలని వెంటనే వాటిపై చర్యలు తీసుకుంటామని అబ్కారీ శాఖ సీఐ వెంకటేశ్వర్ తెలిపారు.

